క్లుప్తంగా

13న మహిళా సంక్షేమ దినోత్సవం



సిబ్బందికి సూచనలు ఇస్తున్న పీడీ కృష్ణవేణి

మునుగోడు : ఈ నెల 13న నియోజకవర్గంలోని నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించే మహిళా సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి పి. కృష్ణవేణి సిబ్బందికి సూచించారు. గురువారం ఆమె మునుగోడు సీడీపీఓ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహిళా సంక్షేమ దినోత్సవానికి ప్రతి అంగన్‌వాడీ టీచర్, ఆయాతోపాటు మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యేలా చూడాలన్నారు. ఆమె వెంట ఏసీడీపీఓ వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న గ్రామస్తులు

నాంపల్లి : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం వీచిన ఈదురుగాలులకు చెట్లు కూలి విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పలుచోట్ల పశువుల కొట్టాలు, రేకులు, గోడలు కూలిపోయాయి. కాగా మండలంలో తీవ్రంగా విద్యుత్ సమస్య ఉంటే సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని గురువారం నాంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గ్రామస్తులు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ నక్క చంద్రశేఖర్, నాంపల్లి సంజీవ, గణేశ్, సంగెపు మల్లేష్, గౌరి కిరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



చండూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కృష్ణారెడ్డి

చండూరు : వచ్చే ఎన్నికల్లో మునుగోడులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం చండూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వడ్డెపల్లి భాస్కర్, మాజీ సర్పంచు కోడి గిరిబాబు, వంగూరి యాదయ్య, బుర్కల భిక్షం, గండు వెంకట్ గౌడ్, జావిద్, శేఖర్, పాలకూరి నాగరాజు, లింగయ్య, శ్రీనివాస్, రాజు, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, లింగస్వామి, ధనరాజ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

మునుగోడు : ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మునుగోడులో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. అనంతరం మండలంలోని కల్వలపల్లి గ్రామానికి చెందిన లలితాబీకి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగోని సత్యంగౌడ్, నన్నూరి విష్ణువర్దన్ రెడ్డి, మేకల ప్రదీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్, పాల్వాయి చెన్నారెడ్డి, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, కుంభం చెన్నారెడ్డి, దినేష్, అనిల్, సూర్యప్రకాష్, మహేష్, ప్రదీప్ రెడ్డి, నర్సింహ, చందు, పగిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం



ఆలయానికి బోనాలతో వెళ్తున్న మహిళలు

కనగల్ : మండల పరిధిలోని శాబ్దుల్లాపురం గ్రామంలో ముత్యాలమ్మ ఆలయ తృతీయ వార్షికోత్సవాలను గురువారం అర్చకులు ఘనంగా నిర్వహించారు. ముత్యాలమ్మకు గ్రామస్తులు బోనాలు, జలాభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ కాకతీయతో చెరువులకు జలకళ

- ఘనంగా ఊరూరా చెరువుల పండుగ
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



నార్కట్‌పల్లి : బతుకమ్మలతో చెరువు వద్దకు వెళ్తున్న చెర్వుగట్టు గ్రామస్తులు



మునుగోడులో చెరువు వద్దకు ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



కట్టంగూర్ : కురుమర్తి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, తదితరులు



శాలిగౌరారం : బతుకమ్మలతో చెరువు వద్దకు వెళ్తున్న మహిళలు

నల్లగొండ టూ టౌన్ : మిషన్ కాకతీయతో చెరువులు జలకళ సంతరించుకున్నాయని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఊరూరా చెరువుల పండుగను గురువారం నల్లగొండ మండలంలోని అప్పాజీపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువు వద్ద గ్రామస్తులతో కలిసి గంగమ్మకు పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ప్రాజెక్టులను పూర్తి చేయడంతో భూగర్భ జలాలు భారీగా పెరిగాయన్నారు. గ్రామస్తులు బోనాలు, బతుకమ్మలతో చెరువు వద్దకు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలోనే చెరువులకు జలకళ

మునుగోడు : బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతే చెరువులకు జలకళ సంతరించుకుందని, అందుకు సీఎం కేసీఆర్ అమలుచేసిన మిషన్ కాకతీయ పథకమే ప్రధాన కారణమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మునుగోడు గ్రామ పంచాయతీలో నిర్వహించిన ఊరూరా చెరువుల పండుగలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి ర్యాలీగా చెరువు వద్దకు వెళ్లి కట్టపై మైసమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చెరువు వద్దకు వచ్చిన ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని చర్లగూడెం రిజర్వాయర్ పనులు పూర్తిచేసి ప్రతి గ్రామంలోని చెరువుల్లో 365 రోజులు నీరు నిల్వ ఉండేలా చొరవ చూపుతానన్నారు. దీంతో నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగు నీటి సౌకర్యం ఏర్పడి రైతులు, రైతు కూలీలు, వ్యాపారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా చెరువులపై దృష్టి సారించకపోవడంతో అనేక చెరువుల్లో నీరు నిల్వ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామి, జెడ్పీటీసీ నారబోయిన స్వరూప రాణిరవి, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఐబీ ఈఈ మనోహర్, ఎంపీడీఓ విజయ భాస్కర్, డీఈ ప్రేమ్ కుమార్, ఏఈలు సిద్ధార్థ, వెంకటరమణ, ఎంపీటీసీలు బొడ్డు శ్రావణినాగరాజు గౌడ్, ఈద నిర్మలశరత్ బాబు, పంచాయతీ కార్యదర్శి మురళి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, రావిరాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని గురువారం కనగల్ మండలంలో ఘనంగా నిర్వహించారు. కోలాట బృందంతో మహిళలు పెద్ద సంఖ్యలో చెరువు, కుంటల వద్దకు చేరుకున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకుని చెరువుల వద్ద కట్ట మైసమ్మకు బోనాలు పెట్టి నైవేద్యం సమర్పించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక చెరువు, కుంటలకు మహర్దశ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్ ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చెరువుల పండుగలో పాల్గొన్న కలెక్టర్

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన ఊరూరా చెరువు పండుగలో కనగల్ మండలంలోని ఇస్లాంనగర్ గ్రామపంచాయతీ పరిధి కేబీ తండాలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. మహిళలు ఆయనకు బోనాలతో స్వాగతం పలికారు.

చిట్యాల : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని వనిపాకల, పెద్దకాపర్తి, వట్టిమర్తి గ్రామాల్లో చెరువుల పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మహిళ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు బతుకమ్మలతో డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా చెరువుల వద్దకు వెళ్లి చెరువు కట్టలపై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు భోజనాలు ఏర్పాటు చేశారు. సర్పంచ్‌లు మేడి లింగమ్మ నర్సింహ, మర్రి జలంధర్‌రెడ్డి, బుర్రి రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చందుపట్ల గ్రామంలో చెరువుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు, బతుకమ్మలు, డప్పుచప్పుళ్లతో చెరువు వద్దకు చేరుకుని కట్ట మైసమ్మ, గంగమ్మ దేవతలకు పూజలు నిర్వహించారు. అనంతరం వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ భూషన్న, ఏఈ పాండు, ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మి వెంకన్న, సిలివేరు ప్రభాకర్, గోనె నర్సింహారావు, చందర్‌రావు, పంచాయతీ కార్యదర్శి శంకరయ్య, టీఏ సూరయ్య, మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు వడ్డెబోయిన యాదగిరి, మంగినపల్లి వెంకటయ్య, వీరయ్య, శ్రీను, శంకర్ ఉన్నారు.

కేతేపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో చెరువుల పండగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లోని మత్స్యకారులు, రైతులు, మహిళలు బతుకమ్మలు, బోనాలు కోలాటాల మధ్య చెరువు కట్టల వద్దకు చేరుకున్నారు. కట్ట మైసమ్మలకు బోనాలు సమర్పించారు. బతుమ్మలు ఆడి అక్కడే నాయకులు, ప్రజలు సమష్టిగా సహపంక్తి భోజనాలు చేశారు. వేడుకల్లో తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, జటంగి ముత్తమ్మ, కోట వెంకటేశ్వర్‌రావు, గోలి మంజుల, జానకిరాములు, జాల వెంకట్‌రెడ్డి, కట్ట శ్రవణ్, చల్ల పూలమ్మ, సీబీ ప్రసాద్, కొండ సరిత, అశ్విని, ఎడ్ల పార్వతమ్మ, జయమ్మ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : సీఎం కేసీఆర్ పాలనలో చెరువులు నిండుకుండలా ఉన్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు, అక్కెనపల్లి గ్రామాల్లో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న మహానేత కేసీఆర్ అని అన్నారు. స్థానిక మహిళలు బోనాలు, బతుకమ్మలతో చెరువు వద్దకు తరలివెళ్లి వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి, పెల్లెంల ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, దుబ్బాక పావని, భాగ్యమ్మ, సర్పంచ్‌లు మాధవి, పుష్పలత, స్రవంతి, బాలకృష్ణ, భద్రాచలం, తహసీల్దారు సైదులు, ఎంపీడీఓ యాదగిరి తదితరులు ఉన్నారు.

కట్టంగూర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఊరూర చెరువుల పండగను గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని కురుమర్తి గ్రామంలో నిర్వహించిన చెరువుల పండగలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. బతుకమ్మలు, బోనాలతో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని చెరువు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. చెరువు వద్ద ఉన్న గ్రామ దేవతకు బోనాలను సమర్పించి, బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కాళిందిని ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, ఎంపీడీఓ పోరెళ్ల సునిత, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గుర్రం సైదులు, ఎంపీటీసీ బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏడు కొండలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

శాలిగౌరారం : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా చెరువుల పండగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా సంఘాల సభ్యులు బతుకమ్మలు, బోనాలు, మత్స్యకారులు వలలతో ప్రదర్శగా చెరువు కట్టల వద్దకు చేరుకున్నారు. బతుమ్మలు ఆడి అక్కడే సహపంక్తి భోజనాలు చేశారు. వేడుకల్లో ఎంపీపీ గంటా లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రమీల, తహసీల్దారు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ కందుల అనితారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మురళి, ఏఎంసీ చైర్మన్ మామిడి తేజస్వి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, మత్స్య సహకార సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



కనగల్ : కేబీ తండాలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కి స్వాగతం పలుకుతున్న మహిళలు



చిట్యాల : వనిపాకలలో ..

చండూరు : చండూరు, గట్టుప్పల మండలాల్లో గురువారం ఊరూరా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఇడికూడ గ్రామంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర గీత కార్మిక సహకార, ఆర్థిక సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ పాల్గొన్నారు. గట్టుప్పల మండల కేంద్రంలో తహసీల్దారు లావణ్య బతుకమ్మను తలపై పెట్టుకుని చెవురు వద్దకు తీసుకెళ్లారు. బంగారిగడ్డ గ్రామంలో ఎంపీడీఓ యాకూబ్‌నాయక్ డప్పు కొడుతూ ఆకర్షణగా నిలిచారు.

మర్రిగూడ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ఊరూర చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, ఎంపీఓ ఝాన్సీ, సర్పంచ్ నల్ల యాదయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఐబీ ఏఈ రాఘవేందర్, సూపరింటెండెంట్ యాకుబ్, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ పాల్గొన్నారు.

నాంపల్లి : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని పలు గ్రామల్లో చెరువుల వద్ద బతుకమ్మలను ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్వేత, ఎంపీడీఓ శేషుకుమార్, రైతు బంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ మండలం అప్పాజీపేట చెరువు వద్ద పూజ చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



కేతేపల్లిలో బోనాలతో వెళ్తున్న మహిళలు



నకిరేకల్ : చందుపట్లలో..



చండూరు : ఇడికూడ గ్రామంలో ..



మర్రిగూడ గ్రామ పంచాయతీ వద్ద..



నాంపల్లి : ఎస్ లింగోటం గ్రామంలో ..

చిట్యాల ఎస్‌ఐగా రవి



చిట్యాల : చిట్యాల ఎస్‌ఐగా ఇరుగు రవి గురువారం విధుల్లో చేరారు. రవి సూర్యాపేట జిల్లా నుంచి బదిలీపై చిట్యాలకు వచ్చారు. చిట్యాల ఎస్‌ఐగా పనిచేసిన నకిరేకంటి ధర్మా తిప్పర్తి పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

తిప్పర్తి ఎస్‌ఐగా ఎన్.ధర్మా



రామగిరి(నల్లగొండ): తిప్పర్తి ఎస్‌ఐగా ఎన్.ధర్మా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్‌ఐ వాస ప్రవీణ్‌కుమార్ డీసీఆర్‌బీకి బదిలీ అయ్యారు. గతంలో ధర్మా చిట్యాల ఎస్‌ఐగా పని చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కనగల్ : మండల పరిధిలోని పానుగోడు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త చాడ లింగయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గురువారం లింగయ్య అంత్యక్రియల్లో పాల్గొని బాధిత కుటుంబ సభ్యులకు రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీపీ కరీంపాష, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, ఎంపీటీసీ పులకరం అండాలువెంకటేశం, సర్పంచ్ మెరుగు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ ఎంపీటీసీ మృతి



భిక్షమయ్య(ఫైల్)

కనగల్ : మండల పరిధిలోని చర్ల గౌరారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బండ్ల భిక్షమయ్య (72) గురువారం గుండెపోటుతో మృతిచెందారు. భిక్షమయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాష, సర్పంచ్ చింతల యాదగిరి, బోయపల్లి జానయ్యగౌడ్, సత్తిరెడ్డి, చింతల బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం కృషి



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శ్రీవిద్య

మాడుగులపల్లి : ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు అన్నారు. మండలంలోని పాములపాడు గ్రామంలో పల్లె దవాఖాన నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేసి ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు చొరవతో పాములపాడు, ఆగామోత్కూర్, తోపుచర్ల గ్రామాలకు పల్లె దవాఖానాలు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, సర్పంచ్ యాతం లక్ష్మి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కళింగరెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి సంజయ్‌కుమార్, మండల కో ఆప్షన్ సభ్యుడు మౌలాలి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబయ్య, పంచాయతీరాజ్ ఏఈ నరేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

కనగల్ : ఐదేళ్లు నిండిన బాలబాలికలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని సెక్టోరియల్ అధికారులు రమావత్ రామచంద్రయ్య, వంగూరి వీరయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని రేగట్టె గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో వారు పాల్గొని చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ తిరందాసు సంతోష్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు పగిళ్ల సైదులు, ఉపాధ్యాయులు శివన్‌గౌడ్, సంతోష, లిల్లిమేరి, పద్మ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి సహకరించాలి

మాడుగులపల్లి : ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కుక్కడం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నన్నూరి వెంకట్‌రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం సిబ్బందితో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, యువత చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మండలంలోని పాములపాడు, ఇందుగుల, చెరువుపల్లి, గంధ్రవానిగూడెం, భీమనపల్లి గ్రామాల్లోనూ బడిబాట కొనసాగింది. కార్యక్రమంలో కుక్కడం సర్పంచ్ గోవిందరెడ్డి, పంచాయతీ కార్యదర్శి షకీరా బేగం, సిబ్బంది జుబేదా బేగం, వెంకట్‌రెడ్డి, రేణుక, నాగేంద్రమ్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ నరేష్ పాల్గొన్నారు.



కనగల్ : రేగట్టె గ్రామంలో ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కేసీఆర్ పాలనలో గ్రామాల అభివృద్ధి



చీకటిగూడెం గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని చీకటిగూడెం గ్రామంలో రూ.20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. పాలనా సౌలభ్యం కోసం ఆవాస గ్రామాలు, తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్.. పల్లెలను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్‌ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని కోరారు. స్థానిక సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, ఎంపీటీసీ దాచేపల్లి నర్మదనాగేశ్వరావు, మాజీ జెడ్పీటీసీ కోట మల్లికార్జునరావు, ఉప సర్పంచ్ వడ్డె శ్రీలత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి



నకిరేకల్ : పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి



కట్టంగూర్‌లో హెచ్‌ఎంలకు పుస్తకాలు అందజేస్తున్న జెడ్పీటీసీ తరాల బలరాములు

నకిరేకల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు అన్నారు. నకిరేకల్‌లోని ఎంఆర్‌సీలో ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్య పుస్తకాలను ప్రధానోపాధ్యాయులకు గురువారం ఆమె అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఆంగ్ల మాధ్యమం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య తదితరులు ఉన్నారు.

కట్టంగూర్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషిచేయాలని జెడ్పీటీసీ తరాల బలరాములు అన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ నాగయ్యతో కలిసి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, సీఆర్‌పీలు, ఎస్‌ఎంసీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

కులవృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



చేపల రుచి చూస్తున్న ఎమ్మెల్యే కంచర్ల



వివిధ రకాల చేపల వంటకాలతో మహిళలు

నల్లగొండ టూటౌన్ : కుల వృత్తులు, పేద ప్రజల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఎన్జీ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మత్స్యకారుల సంక్షేమం కోసం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మత్స్యకారులతోపాటు ఇతర కులవృత్తుల సంక్షేమానికి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. పేద ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తోందని తెలిపారు. మత్స్యకార మహిళలు చేప వంటలను ఎంతో రుచిగా తయారు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి వెంకయ్య, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్, వంగాల సహదేవరెడ్డి, కరీంపాష, బోళ్ల వెంకట్‌ముదిరాజ్, అంబటి వెంకన్న, సింగం లక్ష్మి సింగం రామ్మోహన్‌ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గూడపూర్‌లో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మునుగోడు : మండలంలోని గూడపూర్ గ్రామంలో 2003–04 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు గురువారం ఆ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమతోపాటు చదివి ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఇద్దరు స్నేహితులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు.